05ATP27_05ATP27.qxd 09-01-2023 PM 10:56 Page 1



# స్వయం సహాయక సంఘం సభ్యురాలి ఆత్మహత్యా యత్నం..!

- ఉరవకొండ వైకేపీ కార్యాలయం ముందు పురుగుల మందు డబ్బాతో ధర్నా- మంజూరైన రుణం ఇవ్వకుండా గ్రూప్ లీడర్, ఆనిమేటర్ వేదిస్తోందని రోదన- ఆత్మహత్యా యత్నం చేసిన మహిళను పోలీస్ స్టేషన్‌కు తరలించిన పోలీసులు - మాకూ అన్యాయం జరుగుతోందంటూ ఎస్ఐ ముందు మరికొందరి ఆవేదన- ఆనిమేటర్‌పై చర్యలకు సీయం ఫేషీ నుండి ఆదేశాలొచ్చినా పట్టించుకోని అధికారులు





వైకేపీ కార్యాలయం ముందు పురుగుల మందు తాగేందుకు యత్నిస్తుండగా బాధిత మహిళ లక్ష్మిదేవిను అడ్డుకొంటున్న మహిళ, గ్రూప్ లీడర్, ఆనిమేటర్ వహీదా, ఏపీఎం శివయ్యలను నిలదీస్తున్న బాధిత మహిళ లక్ష్మిదేవి, పోలీస్ స్టేషన్‌లో గ్రూప్ సభ్యులను విచారిస్తున్న ఎస్ఐ టి.పి.వెంకటస్వామి

**ఉరవకొండ, జనవరి 9 ప్రభాతవార్త**

స్వయం సహాయక సంఘంలో సభ్యురాలినైన తనకు గ్రూపు ద్వారా మంజూరైనా రుణంలో తన భాగాన్ని ఇవ్వకుండా గ్రూప్ లీడర్, ఆనిమేటర్ వహిదా వేదిస్తోందంటూ పట్టణంలోని బాబా మహిళా సంఘం సభ్యురాలు లక్ష్మిదేవి సోమవారం స్థానిక వైకేపీ కార్యాలయం ముందు పురుగుల మందుతాగి ఆత్మహత్యా యత్నానికి సిద్దం కావడం కలకలం రేపింది. అనిమేటర్‌తోపాటు గ్రూప్ లీడర్‌గా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్న వహీదాపై తాను సీయం ఫేషీకు పిర్యాదు చేయగా విచారించి ఆమె చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలందినా పట్టించుకోవడంలేదంటూ లక్ష్మిదేవి బోరున విలపించింది. దాదాపు గంటపాటు కార్యాలయం ముందు బైటాయించి ధర్నా చేసిన ఆమెను పోలీసులు బలవంతంగా స్టేషన్‌కు తరలించారు. గ్రూపు సభ్యులు తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే...గంగా గ్రామైఖ్య సంఘంలోని బాబా మహిళా సంఘంలో 10 మంది సభ్యులు ఉండగా ఆనిమేటర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న వహీద గ్రూప్ లీడర్‌గానూ, సరోజమ్మ సెకెండ్ లీడర్‌గా ఉన్నారు. ఈ సంఘానికి ఇదివరకు స్థానిక ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో ఖాతా ఉండగా ఇటీవలే ఆ బ్యాంకులో ఖాతాను స్టేషన్ బ్యాంకు మెయిన్ బ్రాంచిలోకి బదిలీ చేసుకున్నారు. ఈ క్రమంలో ఈ బ్యాంకులో తీసుకున్న రుణాన్ని చెల్లించడానికిగాను స్టేట్ బ్యాంకులో 10 లక్షల రూపాయలు కొత్త రుణం తీసుకొని అందులో 2.5 లక్షల రూపాయల ఆంధ్రప్రగతి బ్యాంకులో అప్పు చెల్లించినట్లు సమాచారం. మిగిలిన మొత్తంలో 1.5 లక్షల రూపాయలు స్టేట్ బ్యాంకులో డిపాజిట్ చేయగా మిగిలిన 6 లక్షల్లో ఒక్కో సభ్యురాలి ఖాతాలో 60వేల చొప్పున రుణం జమ చేశారు. అయితే గ్రూప్ లీడర్‌గా ఉన్న వహీదా మిగిలిన సభ్యులందరినీ నమ్మబలికి మనకు ఒక్కొక్కరికి 80వేల రూపాయలు డుబ్బులు వస్తాయని ఇప్పుడు మీమీ ఖాతాల్లో పడిన 6 లక్షల రూపాయలు (ఒక్కొక్కరి ఖాతాలోని 60వేల రూపాయలు) డబ్బును నాకు ఇస్తే ఆ డబ్బు ఇప్పిస్తానని చెప్పి డ్రా చేయించి తీసుకున్నట్లు సమాచారం. అయితే రోజులు గడుస్తున్నా ఆమె డబ్బులను సంఘంలోని ఏ ఒక్క మహిళకు కూడా ఇవ్వకుండా వారు పిలిచినా స్పందించకుండా తిరుగుతుండటంతో సంఘంలోని పలువురు మహిళలు వైకేపీ అధికారులను ఆశ్రయించారు. అయితే స్థానిక అధికారులు స్పందించకపోవడంతో నేరుగా కాల్ సెంటర్ ద్వారా సీయం ఫేషీకు పిర్యాదు చేయగా విచారణ జరిపి ఆనిమేటర్‌పై తగిన చర్యలు చేపట్టాలని ఆదేశాలు వచ్చినా స్థానిక అధికారులు మీనమేషాలు లెక్కించినట్లు తెలుస్తోంది. ఈక్రమంలోనే గ్రూప్‌లో కొత్త సభ్యురాలైన లక్ష్మిదేవి వైకేపీ కార్యాలయం ముందు ధర్నా చేపట్టి ఆత్మహత్యా యత్నానికి సిద్ధపడినట్లు తెలుస్తోంది.

**సంఘం సభ్యులను విచారించిన ఎస్ఐ :** ఆత్మహత్యా యత్నానికి సిద్ధపడిన మహిళ లక్ష్మిదేవిను స్టేషన్‌కు తీసుకెళ్లగా ఎస్ఐ టి.పి.వెంకటస్వామి వేకేపీ ఏపీఎం శివయ్య, గ్రూప్ లీడర్ వహీదతోపాటు ఇతర సభ్యులను స్టేషన్‌కు రప్పించి విచారణ జరిపారు. అక్కడికి వచ్చిన గ్రూప్‌లోని మిగిలిన సభ్యులు తమకు స్టేట్ బ్యాంకులో మంజూరైన రుణం ఇప్పటికీ పంపిణీ చేయలేదని విలపించారు. గ్రూప్‌లో ఏమి జరుగుతోందో అర్థం కావడంలేదని మాకు న్యాయం చేయాలని కోరారు. దీంతో సమావేశం నిర్వహించి సమస్య పరిష్కరించుకోవాలని లేకుంటే రాతమూలకంగా పిర్యాదు చేస్తే బాధ్యురాలిపై కేసు నమోదు చేస్తామని ఎస్ఐ వెంకటస్వామి వైకేపీ ఏపీఎం శివయ్యకు సూచించారు.

# సోషల్ వెల్ఫేర్ డీడీని వెంటనే సస్పెండ్ చేయాలి

## స్పందనలో ఫిర్యాదు చేసిన ఎంఆర్‌పిఎస్ నేత కె.వి.మధు



మీడియాతో మాట్లాడుతున్న ఎంఆర్‌పిఎస్ నేత కె.వి.మధు

**అనంతపురం న్యూటౌన్, జనవరి 9 ప్రభాతవార్త**

ఎస్సీ హాస్టల్ వార్డెన్ల బదిలీల్లో అక్రమాలకు పాల్పడిన సోషల్ వేల్ఫేర్ డీడీ వై.విశ్వమోహన్‌రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని ఎంఆర్‌పిఎస్ నేత మధు సోమవారం స్పందనలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ....గత ఎడాది జరిగిన వార్డెన్ల సాధారణ బదిలీల్లో సోషల్ వెల్ఫేర్ డీడీ అక్రమాలకు పాల్పడ్డారన్నారు. ఈ బదిలీల్లో అర్హులైన వార్డెన్లు కోరుకున్న చోటకు కాకుండా మరొక చోటకు బదిలీ చేశారని, అనర్హులతో కుమ్మకై కోరుకున్న స్థానాలకు పోస్టింగ్‌లు ఇచ్చారన్నారు. బదిలీల సమయంలోనే డీడీ ఓ మహిళా వార్డెన్‌ను కొట్టేందుకు చెయ్యి కూడా ఎత్తారని, ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. డీడీబదిలీలను ఒక వ్యాపారంలాగా నిర్వహించారని ఆరోపించారు. అదే విధంగా ఉద్యోగులను కూడా పలు రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. గతంలో పనిచేసిన డీడీలు ప్రతి సమస్యని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారించేవారన్నారు. అయితే ఈ డీడీ జిల్లాకు వచ్చిన తర్వాత ఏ పని కూడా సవ్యంగా జరగనివ్వడం లేదన్నారు. డీడీ భార్యకి డబ్బులు ఇచ్చిన వారికి కోరుకున్న స్థానాల్లో పోస్టింగ్‌లు ఇచ్చారని ఆరోపించారు. నీతి, నిజాయితీగా పనిచేస్తున్న వార్డెన్లను దూర ప్రాంతాలకు బదిలీ చేయడం చాలా దారుణమన్నారు. ఇలాంటి డీడీని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. రెండేళ్ల క్రితం ఒక వ్యక్తి తన ఉద్యోగ కాలం పూర్తి అయిందని అతన్ని తొలగించారని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్యోగులకు రెండేళ్ల సర్వీసు పెంచడం వలన ఉద్యోగం చేయడానికి బాధితుడు రామకృష్ణ డీడీకి అర్జీ ఇచ్చారని, ఉద్యోగం వస్తాదని, ఇస్తానని చెప్పి, హాస్టల్ వర్కర్ తిప్పయ్యతో మాట్లాడి రూ.లక్ష,50 వేలు బేరం కుదుర్చుకున్నారని, మొదటగా రూ.83 హాస్టల్ వర్కర్ కి ఇచ్చారని, ఆ డబ్బును డీడీకి ఇచ్చారని, హాస్టల్ వర్కర్‌ని అడిగితే డీడీకి ఇచ్చామని చెప్పారని, అయితే డీడీ మా పైఆఫీసరు కాబట్టి నేను ఉద్యోగ విషయం ప్రతి సారి అడగలేదని చెప్పినట్లు తెలిపారు. ఇదే విషయంపై బాధితుడితో కలిసి తాను డీడీని అడిగితే నాకు ఎక్కరు డబ్బులు ఇవ్వలేదని చెప్పారన్నారు. అదే సమయంలోనే ఆ వర్కర్ రూ. 2 వేలు తీసుకుని నాకు మిగిలిన రూ.81 వెయ్యి ఇచ్చారని చెప్పారని మీరే చెప్పారు కదా సార్ అని బాధితులు డీడీని ప్రశ్నించడం జరిగిందన్నారు. దీంతో డీడీ బాధితుడికి ఇప్పటి వరకు ఉద్యోగం ఇవ్వలేదన్నారు. అంతే కాకుండా ఎస్సీ హాస్టల్ వార్డెన్ మాధవి డబ్బులు ఇవ్వలేదనే కారణంతో కోరుకున్న స్థానానికి కాకుండా అమరాపురంకి బదిలీ చేశారని ఆరోపించారు. తన ఆరోగ్యం బాగలేదని, కనీసం తనకు డిప్యూటేషన్ అయినా ఇవ్వాలని ఆ విధంగా లెటర్ పెట్టాలని డీడీ చెబితేనే ఆమె లెటర్ పెట్టిందని, అయితే ఇప్పటి వరకు ఎలాంటి డిప్యూటేషన్ వేయకుండా ఆరు నెలలుగా కాలయాపన చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. అంతే కాకుండా డీడీ ప్రతి విద్యార్థి నుంచి నెలకు రూ.32లు కమీషన్ తీసుకుంటున్నారని, కానీ ప్రస్తుతం రూ.40లుకు పెంచారని, డైట్ బిల్లులు మంజూరు అయిన వెంటనే ఇవ్వాలని డీడీ వార్డెన్లకు చెప్పినట్లు ఆయన ఆరోపించారు. పేద పిల్లలు కడుపుకొప్పి కమీషన్లు కోసం డీడీ కకుర్తి పడుతున్నారని ఆరోపించారు. ఈ విషయాలపై జిల్లా కలెక్టర్‌కి పలు మార్లు కలిసి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఆఖరికి కలెక్టర్‌ని కూడా డీడీ పక్కదారి పట్టిస్తున్నారని, ఇలాంటి డీడీని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

### అభాగ్యుల అమ్మఒడి ఈ ఊయల...

# పురిటి బిడ్డలను అనాథలుగా మార్చకండి...

### - మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని



అభాగ్యుల అమ్మఒడి ఈ ఊయల కార్యక్రమంను ప్రారంభిస్తున్న దృశ్యం.

**గుంతకల్లు, జనవరి 09 ప్రభాతవార్త**

ఇటీవల పురుటి బిడ్డలను సైతం అనాథలుగా మార్చేయత్నంలో పలువురు కన్నవారు చెత్తకుప్పలలోను, ఇతర నిర్మానుష్య ప్రదేశాలలో పారవేసూ_త్త చేతులు దులుపుకోవడం సభ్యసమాజం తలదించుకునే తీరుగాను, ఆ చిన్నారుల భవిష్యత్తులో దేశపౌరులుగా సమాజంలో బంగారు మయం కాకుండా అడ్డుకోవడం చాలా దారుణమన్న సత్యాన్ని గుర్తించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, మున్సిపల్ కమీషనర్ బండి శేషన్న, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరిప్రసాద్, ఎంపిడిఓ నాగరత్న తదితరులు ఉద్ఘాటించారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గుత్తి ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తల్లిదండ్రుల ఆదరణకు నోచుకోని (పురిటి బిడ్డలు) బాలలు ఆనాథలుగా కాకూడదంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన " అభాగ్యులకు అమ్మఒడి " లో భాగంగా ప్రత్యేకంగా ఊయల ఏర్పాటు కార్యక్రమంకు ముఖ్యఅతిథులు వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రుల ఆదరణకు నోచుకోని బాలల పట్ల నిర్లక్ష్యం చేస్తూ కుప్పతొట్లలోను, ఇతర నిర్మానుష్య ప్రాంతాలలో పారవేయకుండా వారికి ప్రాణహాని కలుగకుండా తమవంతు భాధ్యతగా రహస్యంగానైనా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆయా కేంద్రాలలోని ఊయలలో వేసి వారి బంగారు భవిష్యత్తుకు మార్గం చూపాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం గుంతకల్లు నియోజకవర్గంలోని గుంతకల్లు పట్టణంలో 3చోట్ల, గుత్తి పట్టణంలో 2చోట్లు కేంద్రాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వమే చొరవ తీసుకుని దత్తత ఇవ్వడానికి చర్యలుగా నిభంధనలతో వారి సంరక్షణ భాధ్యతలను తీసుకుంటుందన్నారు. ఏ ప్రాంతంలోనైనా పసికందుల పట్ల జరుగుతున్న రాక్షసత్వంను వీడనాడి ట్రోల్ ఫ్రీ నెంబర్ 1098కు గాని, 181 మహిళా హెల్ప్‌లైన్‌కు గాని, 100కు డయల్‌తో పోలీసులకు సమాచారం అందించి మానవత్వంకు నిర్వచనంగా ప్రతి ఒక్కరూ భారతీయ పౌరులుగా నిలవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో చైల్డ్‌లైన్ కో ఆర్డినేటర్ బాలాజి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, బ్లాక్ కో ఆర్డినేటర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మా వార్డులో పారిశుద్ధ్య చర్యలు చేపట్టండి

### -ప్రధాన రోడ్డులో బటర్‌ఫ్లై లైట్లు వెలిగేలా చూడండి

### -విన్నవించిన 15వ వార్డు సభ్యుడు వశికేరి మల్లికార్జున

**ఉరవకొండ, జనవరి 9 ప్రభాతవార్త**

పట్టణంలోని తన వార్డు పరిధిలో పారిశుద్ధ్య పనులు సరిగ్గా జరుగడంలేదని దీంతో అపరిశుభ్రత అధికమైన దోమల వ్యాప్తితో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని పారిశుద్ధ్యం మెరుగునకు చర్యలు చేపట్టాలని మేజర్ గ్రామ పంచాయతీ 15వ వార్డు సభ్యుడు వశికేరి మల్లికార్జున కోరారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఆయన సర్పంచ్ యం.లలిత, ఇంచార్జ్ కార్యదర్శి జనార్ధన్‌రెడ్డికు ఈ మేరకు వినతిపత్రాలు అందించారు. వార్డులో ఫాగింగ్‌తోపాటు స్ప్రే చేయించాలని కోరారు. కాలనీలో అత్యవసరంగా వైద్య శిబిరం ఏర్పాటు చేయించి మందులు ఉచితంగా పంపిణీకు చర్యలు చేపట్టాలన్నారు. పట్టణ బైపాస్ మోదలు కణేకల్లు క్రాస్ వరకుగల బటర్ ఫ్లై లైట్లు వెలుగడంలేదని అంధకారం ఏర్పడి నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వార్డులోని శివరామిరెడ్డి కాలనీల 180 మీటర్ల సీసీ రోడ్డు అత్యవసరంగా వేయాల్సి ఉందన్నారు.



సర్పంచ్, ఇంచార్జ్ కార్యదర్శిలకు వినతిపత్రం అందిస్తున్న వార్డు సభ్యుడు వశికేరి మల్లికార్జున

# ప్రజాసంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధియే వైకాపా జగనన్న లక్ష్యం

### - వైఎస్ఆర్‌సిపి శ్రేణులు



వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఘనంగా నివాళులు అర్పిస్తున్న వైకాపా శ్రేణులు.

**గుంతకల్లు, జనవరి 09 ప్రభాతవార్త**

రాష్ట్ర పురోగాభివృద్ధిలో తనవంతు ధ్యేయంగా ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ప్రజలు సుఖశాంతులకు ఎలాంటి భంగకరం కాకుండా కష్టాల నుండి విముక్తి చెందాలన్న సంకల్ప ంతో రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగనన్న లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని గుంతకల్లు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఉద్ఘాటించారు. సోమవారం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర పూర్తి చేసి 4యేళ్లు పూర్తి అయిందన్న కారణంగా వారు పట్టణంలోని వైఎస్ఆర్ విగ్రహంకు పూలమాల అలంకరించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు శ్రేణులు మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా గుంతకల్లు పట్టణ అభివృద్ధిలో సఫలీకృతం కావడంలో ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డికు సంపూర్ణ సహకారం అందించిన ముఖ్యమంత్రి జగనన్నకు ప్రత్యేకంగా శుభాకాంక్షలను తెలియచేస్తున్నామన్నారు. ఎమ్మెల్యేగా తనవంతుగా ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలుతో పాటు తనవంతుగా ఆదరణగా చేయూతనందిస్తూ ధాతృత్వంకు మారుపేరుగా ప్రజలకు ఆదుకుంటూ ప్రజలకు అందిస్తున్న సేవలు చిరస్మరణీయమన్నారు. ప్రజానేత వైకాపా అధినేతగా జగనన్న చేపట్టిన ప్రజా సంకల్పయాత్ర పూర్తి 4యేళ్లు పూర్తి కావడం అభినందనీయమని, రాబోయే ఎన్నికలలో ప్రజలు ఆదరాభిమానాలతో తమ విలువైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకుంటారని ఆశిస్తూ మరోమారు అటు ముఖ్యమంత్రిగా జగనన్నకు, ఇటు ఎమ్మెల్యేగా వై.వెంకట్రామిరెడ్డిలకు అవకాశం కల్పించాలని ప్రజలను కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సుంకప్ప,సోమిరెడ్డి,గోవిందనాయక్,తిక్కస్వామి,రామచంద్ర,వంశీ,ఎల్లప్ప, చిన్న,మహదేవ,మనోహర్,శంకర్,చిన్నరాయుడులతో పాటు పలువురు మైనార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# రాకెట్ల, కౌకుంట్ల పీహెచ్‌సీల్లో సురక్షిత మాతృత్వ అభియాన్

### -ఆసుపత్రుల్లో కాన్పులు సురక్షితమన్న వైద్యాధికారులు

**ఉరవకొండ, జనవరి 9 ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాకెట్ల, పి.కౌకుంట్ల పీహెచ్‌సీలో సోమవారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారులు డాక్టర్ వెంకటేష్‌నాయక్, డాక్టర్ పావని, డాక్టర్ అనికేత్ బృందం గర్భవతులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రుల్లో కాన్పులు సురక్షితమని సూచించారు. పోషకాహారాన్ని ప్రదర్శించి గర్భిణీ స్త్రీలకు సమతుల ఆహారం ఆవశ్యకత, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, తృణధాన్యాల్లో లభించే విటమీన్ల గూర్చి వివరించారు. లింగ వివక్ష చూపవద్దని ఆడ, మగ అందరూ సమానమేనని పీసీ పీఎన్‌టీడీ చట్టంపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత శుభ్రత పాటించాలని అప్పుడే ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ సందర్భంగా గర్భిణీలకు హెచ్ఐవీ, రక్తహీనత, ఎత్తు, బరువు తదితర పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాకెట్ల సీహెచ్ఓ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.యండి.షఫీ, సూపర్‌వైజర్ శ్రీధరమూర్తి, పి.కౌకుంట్ల పీహెచ్‌సీ సీహెచ్ఓ లక్ష్మినారాయణమ్మ, సూపర్‌వైజర్లు చౌడప్ప, నాగరత్నమ్మ, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఆసుపత్రి సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు



రాకెట్ల పీహెచ్‌సీలో అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి డాక్టర్ పావని

### మున్సిపల్ చైర్మెన్ గారూ... అధికారుల్లారా.....నీరు సమృద్ధిగా ఉందంటారు..

# కాని నీటి సరఫరాలో జాప్యం ఎందులకు...? - సిపిఎం




మున్సిపల్ కార్యాలయం వద్ద మేనేజర్ రంగనాథమ్‌కు వినతిపత్రంను అందచేస్తున్న సిపిఎం పార్టీ శ్రేణులు.

**గుంతకల్లు, జనవరి 09 ప్రభాతవార్త**

గుంతకల్లు పట్టణ ప్రజలకు త్రాగునీటి సమస్య లేదంటూనే కొళాయిలకు పంపిణీ చేయటంలో జాప్యం చేస్తున్న తీరు శోచనీయమని, ఈ విషయంలో మున్సిపల్ చైర్మెన్ ఎన్.భవాని, మున్సిపల్ అధికారులు సమాధానం ఇవ్వాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం పార్టీ శ్రేణులు గుంతకల్లు పురపాలక సంఘం కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మున్సిపల్ మేనేజర్‌కు వినతిపత్రంను అందచేశారు. తదుపరి పలువురు శ్రేణులు మాట్లాడుతూ పట్టణంలో పేరుకు రూ.200లకు అమృత్ పథకం ద్వారా ఇంటికి ఒక కొళాయి ఏర్పాటుకు సహకారం అందిస్తామంటారు. కాని డిమాండ్ నోటీసులుతో పాటు డిపాజిట్లుగా చెల్లించాలంటూ వాలంటీర్లు ద్వారా లబ్దిదారులను నిలదీస్తూండటం చాలా దారుణంగా ఉందన్నారు. ఈక్రమంలో ప్రస్తుతం పట్టణంలో ప్రజలకు త్రాగునీటి విడుదలలో సమయపాలన లేమిగా ఇష్టారాజ్యంగా కొళాయిలకు సరఫరా చేస్తుండటం శోచనీయమన్నారు. ఓవైపు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులలో సమృద్ధిగా ఉందంటూనే మరోవైపు నీటి విడుదలలో జాప్యం తీరుగా 5రోజులకు ఒమారుగాను విడుదల చేయడం పట్ల ప్రజలకు తీవ్ర సమస్యగా మారిందన్న సత్యాన్ని గుర్తించాలన్నారు. నీటి విడుదల విషయంలో మున్సిపల్ సిబ్బందిని ప్రశ్నిస్తే మోటార్లు రిపేరు కారణ మంటూ పొంతనలేని సమాధానాలు చెప్పడం హేయంగా ఉందన్నారు. నీటి సమస్య లేదని ప్రకటనలకు మాత్రమేనా ప్రజలకు పంపిణీలో జాప్యం చేయడం శోచనీయమన్నారు. ఏదిఏమైనా ఇష్టారాజ్యం కాకుండా ప్రజలకు త్రాగునీటి విడుదలలో సమయపాలన ఆవశ్యమని, రోజు విడిచి రోజు కొళాయిల ద్వారా పంపిణీ చేయడంతో ప్రజలకు సమస్య ఉండదన్న సత్యాన్ని గుర్తించి తగు చర్యలు చేపట్టాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బి.శ్రీనివాసులు, దాసరి శ్రీనివాసులు, మారుతి ప్రసాద్, జగ్గిలి రమేష్,కసాపురం రమేష్, తిమ్మప్ప, రామునాయక్, జ్యోతి,ఓబులేసు, వీరేష్,వెంకీ, మల్లి,వీరాస్వామి, బుజ్జి,మంజు తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ జబ్బుతో బాధపడుతున్న కుటుంబాన్ని ఆదుకోండి...




దాతలు సహాయం చేయండి అంటూ వేడుకుంటున్న కుటుంబ సభ్యులు

**తనకల్లు, జనవరి 9, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ఇందిరానగర్‌లో నివాసముంటున్న షాహినా భర్త వలీ(45) గత కొన్ని రోజుల నుండి కిడ్నీ వ్యాధితో బాధపడుతూ కుటుంబాన్ని పోషించే లేని పరిస్థితిలో ఉన్నాడు. వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించడంతో కిడ్నీలు పూర్తిగా రెండు పాడైపోయాయని డాక్టర్లు తెలిపారు. కూలిచే జీవనం సాగించే వారు ఆ కుటుంబానికి వైద్యం చేయించుకునే ఆర్థికస్థోమత లేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. కూలీ పనులు చేసి ఇద్దరు పిల్లలను చదివించుకుంటూ ఉండగా తన భర్త కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడని, దాతలు ఎవరైనా తమకు సహాయం అందించి వైద్య చికిత్సల సహాయానికి సహకరించాలని ఆమె కోరారు.

# బీసి హాస్టల్ ఆకస్మిక తనిఖీ



హాస్టల్‌లో వసతులను పరిశీలిస్తున్న ఎంపిపి రమణారెడ్డి

**నల్లచెరువు, జనవరి 9, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర వసతీ గృహం నందు ఎంపిపి రమణారెడ్డి సోమవారం తనిఖీ చేయడం జరిగింది. వసతీ గృహం యొక్క పరిసరాలను పరిశీలించి విధ్యార్థులతో ముచ్చటించారు. క్రమ శిక్షణతో కూడిన విద్యను అవరచుకోవాలని, ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని మీ స్కూల్‌కు తల్లిదండ్రులకు మంచిపేరు, ప్రతీష్టలు తెచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. మెనూ ప్రకారం ఆహార పదార్థాలు పెడుతున్నారా లేదా అని విద్యార్థులను ఆడిగి తెలుసున్నారు. వైస్ ఎంపిపి నారాయణస్వామి, వార్డెన్ లక్ష్మి నారాయణ, గోవింద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఒంటేరుకు గవర్నమెంట్ కాంట్రాక్టు ఐటిఐ అండ్ డియల్‌టిసి ఉద్యోగుల సంఘం మద్దతు

**అనంతపురం న్యూటౌన్, జనవరి 9 ప్రభాతవార్త**

పశ్చిమ రాయలసీమ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఒంటేరు శ్రీనివాసులరెడ్డికి సంపూర్ణమద్దతు ప్రకటిస్తున్నట్లు ప్రభుత్వ ఐటిఐ, డిఎల్టీసి కాంట్రాక్టు ఎంప్లాయీస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి.కిషోర్‌కుమార్, ప్రధాన కార్యదర్శి యస్‌విడి ప్రసాద్‌లు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. గతంలో ఒంటేరు శ్రీనివాసులరెడ్డి ప్రభుత్వ ఐటిఐలలో పనిచేస్తున్న కాంట్రాక్టు వృత్తి విద్య బోధకులకు మినిమం టైం స్కేల్‌ను వర్తింపచేయించడంలోనూ, అలాగే ఒప్పంద వృత్తి విద్య బోధకులను క్రమబద్దీకరిచాలని ప్రతి వేదిక మీద మా తరుపున గళం వినిపించియున్నారని, అలాగే ఐటిఐలను కూడా ఆధునీకరించాలని పలు మార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసియున్నారని, వీటన్నింటి దృష్ట్యా ఒంటేరు గెలిస్తే ప్రభుత్వ ఐటిఐలకు భవిష్యత్తు ఏర్పడుతుంది అని నమ్ముతున్నామని, వారు అభిప్రాయ పడ్డారు. కావున ఒంటేరుకు మా సంఘం తరుపున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని ఆయన గెలవడానికి ఐటిఐ ఒప్పంద వృత్తి విద్య బోధకుల తరుపున ప్రచారం చేసి ఒంటేరు గెలుపులో భాగస్వాములం అవుతామని వారు తెలియజేశారు.

# ఘనంగా మాల్యం గ్రామంలో ఇమామ్ సాబ్ ఉరుసు మహోత్సవం

**కనేకల్లు, జనవరి 9 ప్రభాతవార్త**

కనేకల్లు మండల మాళ్యం గ్రామంలో సోమవారం ఇమాం వలిసాబ్ ఉరుసు మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ ఉరుసు మహోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యేకాపు రామచంద్రారెడ్డి, కనేకల్లు టౌన్ కన్వీనర్ టి.కేశవరెడ్డి, ఎస్. రఘు, జి. నరసింహులు, మాల్యం హంపన్నగౌడ్ మాల్యం తిప్పారెడ్డి పాల్గొని ఉరుసు మహోత్సవాన్ని తిలకించారు.

కుల మతాలకు అతీతంగా పాల్గొన్న ప్రజలు, భక్తాదులకు స్వామి వారి ఆశీస్సులు ఉండాలని వేడుకుని ఆకాంక్షించారు.

## శివాలయంలో అన్నధానం


అన్నధాన కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఏపి కురుబ కార్పొరేషన్ చైర్మన్

**బత్తలపల్లి, జనవరి 9 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ లలితా త్రిపుర సుందరి సమేత ఓంకారేశ్వర స్వామి దేవాలయంలో శివమాల ధారణచేసినవారికి అన్న ధానం ఏర్పాటు చేసినట్లు ఆలయ శాశ్వత ధర్మకర్త, ఏపి కురుబకార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు అన్నారు. సోమవారం ఆలయంలో ఓంకారేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నధాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అన్నధానం అన్నిధానాలలోకన్నా మిన్న అయినద న్నారు. భక్తుల సహకారంతో నేటి నుండి 41రోజుల పాటు నిర్వహించేం దుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. శివమాలధారులు ఈ కార్యక్రమం లో పాల్గొని స్వామి అశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో యోగానందాచారి తదితరులు పాల్గొన్నారు.

## రెండు ట్రిప్పర్లు ఢీకొన్ననప్రమాదంలో డ్రైవర్‌కు తీవ్రగాయాలు


డ్రైవర్ నాగరాజును అంబులెన్స్‌లోకి తీసుకు వెళుతోన్న స్థానికులు

**బత్తలపల్లి, జనవరి 9 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట రెండు ట్రిప్పర్లు ఢీకొనగా, ఒక ట్రిప్పరు డ్రైవరు తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివ రాల మేరకు సోమవారం ముదిగుబ్బ మండలం రాళ్లఅనంతపురం వద్దను న్న ఇసుక రీచ్ నుండి ధర్మవరంకు ఇసుకను తీసుకు వచ్చేందుకు వెళుతున్న రెండు ట్రిప్పర్లు ప్రాథమిక అరోగ్యకేంద్రం ఎదుటకు రాగానే ముందు వెళుతోన్న ట్రిప్పరును వెనుక వస్తోన్న ట్రిప్పర్ వేగంగావచ్చి ఢీకొనింది. ఈ ప్రమాందంలో వెనుక ట్రిప్పర్ డ్రైవర్ మండలం లోని సూర్యచంద్రాపురంకు చెందిన నాగరాజు ట్రిప్పర్‌లోనే ఇరుక్కుపో యాడు. స్థానికులు ఎంత ప్రయత్నించినా నాగరాజును బయటకు తీయలేక పోయారు. ఇంతలో సిబ్బందితో కలసి అక్కడికి చేరుకున్న ఏఎస్ఐ సోమశేఖర్‌మూర్తి జేసిబి సాయంతో బయటకు తీయించారు. అనంతరం 108 వాహనంలో ఆర్డీటి ఆసుపత్రికి తరలించారు. అయితే రెండు ట్రిప్పర్ల యజమాని ఒక్కరే కావడంతో కేసు లేకుండా రాజీచేసుకున్నట్లు తెలిసింది.

## ప్రజా సంకల్ప పాదయాత్రకు నాలుగేళ్లు

### - దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్‌కు ఘననివాళులు


కేక్ కట్ చేస్తున్న వైఎస్ఆర్‌సిపి నాయకులు కార్యకర్తలు

**పెనుకొండ, జనవరి 9 ప్రభాతవార్త :** ప్రజా సంకల్ప పాదయాత్ర ముగిసి జనవరి 9వ తేదితో నాలుగేళ్లు నిండి న సందర్భంగా పెనుకొం డ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ ఆ పార్టీ నాయకులు కార్యక ర్తలు కలిసి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి, కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలోపెనుకొండ మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామం ముందుకే వైద్యం


వైద్యం చేస్తున్న డాక్టర్లు, సిబ్బంది

**అగళి, జనవరి 9 ప్రభాతవార్త :** ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్యం అందించాలన్న ఉద్దేశ్యం తో ఎఫ్‌పిసి (ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ) పేరిట గ్రామాల్లో నూత న వైద్య విధానాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. సచివాలయా ల వారీగా రోజూ ఒక గ్రామంలో మీరు వైద్యం చేయాలి. ఆ విధంగా మధూడి గ్రామంలో చికిత్స కార్యక్రమం సోమవారం జరిగింది. గర్భిణీలు జనరల్ ఓపి బాలింతలు చక్కెర వ్యాధి, బిపి ఇలాంటివి అక్కడే చికిత్సలు చేసి రోగులకు వైద్యం అందిస్తున్నారు. డాక్టర్ గాయత్రి సంతోష్‌తోపాటు డిఇఓ జ్ఞానదీప్, మమత, స్రవంతి, ఆశా, లక్ష్మి, సరోజమ్మ, మంజు, తదితరులు ఆసుపత్రి సిబ్బంది ఆశావర్కర్లు ఈ శిభిరంలో ఉన్నారు. గ్రామాల్లోనే పేదలకు వైద్య చికిత్సలు అందించి మందులు పంపిణీ చేయడం దీని ఉద్దేశ్యం. ఈ విధంగా సోమవారం చెక్కెర వ్యాధి, బిపి ఉన్న వారికి 81 మందికి చికిత్సలు అందించారు. టిఎన్‌సి కేసులు ఐదు, జనరల్ ఓపి కింద 60 మందికి చికిత్సలు అందించి మందులను పంపిణీ చేశారు. కొసమెరుపు ఏమిటంటే నిరక్ష రాస్యులు వైద్యం చేయించుకోవడానికి వెళ్లినప్పుడు అత్యవసరంగా అక్కడ చికిత్స అందించాలి, లేని పోని ఫోన్ నెంబర్లు, ఆధార్ నెంబర్లు అడిగి రోగులకు ఇబ్బందులకు గురి చేయకుండా గ్రామాల్లోకి వైద్యం చేయడానికి వెళ్లినప్పుడు వైద్యం చేసి మందులు పంపిణీ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఛలో కావలి పోస్టర్లు విడుదల


ఛలో కావలి పోస్టర్లు విడుదల చేస్తున్న టీడీపీ నేతలు

**గుడిబండ, జనవరి 9 ప్రభాతవార్త :** అనంతపురం తెలుగు దేశం పార్టీ కార్యాల యంలో ఛలో కావలి పోస్టర్లను శ్రీ సత్యసా యి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎన్.మంజు నాథ్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్సీ సెల్ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా మంజునాథ్ మాట్లాడుతూ.. తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, ప్రధాన కార్యదర్శి లోకేష్‌బాబు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చంనాయుడు, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎస్‌రాజు వారి ఆదేశాల మేరకు దళితులపై వైసీపీ నాయకులు దాడులు, హత్యలు, వేదింపులు, దమనకాండకు నిరసనగా అనంతపురం తెలుగు దేశంపార్టీ కార్యాలయంలో ఛలో కావలి పోస్టర్లు విడుదల చేస్తున్నా మని, ఈ కార్యక్రమానికి దళితులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, జిల్లాఎస్సీ సెల్ అధికార ప్రతినిధి ఎం.సుబ్బరాయుడు, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి రైటర్ కదిరప్ప, జిల్లా కార్యదర్శి చంద్రాయుడు, రాప్తాడు ప్రధాన కార్యదర్శి డి.పోతన, రామగిరి మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకటరాముడు, మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నయ్య, గోవిందరాజు, ఎస్సీ సెల్ విభాగం నాయకులు పాల్గొన్నారు.

## చెరువు వేలం పాట

**అగళి, జనవరి 9 ప్రభాతవార్త**

ఈ నెల 11వ తేది ఉదయం 11 గంటలకు అగళి శంకరేశ్వరస్వామి దేవాలయం వద్ద చెరువు వేలం పాట వేయనున్నట్లు ఈఓఆర్డి పద్మ, పంచాయితీ కార్యదర్శి వేణులు తెలిపారు. వేలం పాటలో పాల్గొనే పాటదారులు 3వేలు డిపాజిట్‌తో వేలం పాటలో పాల్గొనాలని తెలిపారు. వేలం పాట అనంతరం వేలం డబ్బులు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు లక్ష్మిమ్మ హనుమంతరాయప్ప పాల్గొంటారు.

## అభివృద్ధి పనులపై బహిరంగ చర్యకు సిద్ధం

### - ఎమ్మెల్యే వెంకటరమణప్పకు మాజీ ఎమ్మెల్యే తిమ్మరాయప్ప సవాల్


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే తిమ్మరాయప్ప

**పావగడ, జనవరి 9 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో ఎవరి హయాంలో అభివృద్ధి పనులు అధికంగా జరిగాయో బహిరంగ చర్చకు సిద్ధమని మాజీ ఎమ్మెల్యే తిమ్మరాయ ప్ప ఎమ్మెల్యే వెంకట రమణప్పకు సవాల్ విసిరారు. సోమవారం పట్టణంలోని జెడిఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడా రు. తాలూకాలో వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న సమయం లో ఎమ్మెల్యే వెంకటరమణప్ప ప్రతిపక్ష జెడిఎస్ పార్టీపై విమర్శలు చేయడం మంచిది కాదన్నారు. నేను అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి పనులు ఎమ్మెల్యే వెంకటరమణప్ప అధికారంలో జరిగిన అభివృద్ధి పనులపై ఎప్పుడైనా ఎక్కడైనా ప్రజల సమక్షంలోనే బహిరంగ చర్చకు సిద్ధమని మరోసారి ఛాలెంజ్ చేశారు. మాజీ ప్రధాన మంత్రి హెచ్‌డి దేవేగౌడ్, మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డి కుమారస్వామిలను తండ్రి కొడుకుల పార్టీ జెడిఎస్ అని విమర్శించడం తగదన్నారు. తాలూకాలో తండ్రి ఎమ్మెల్యే పదవి కుమారుడు జిల్లా పంచాయితీ మెంబర్‌గా పదవులు చేపట్టారు. వీరు తండ్రి కొడుకులు కాదా..? వీరిది తండ్రి కొడుకుల రాజకీయం కాదా..? అని ప్రశ్నించారు. వీరికి కుమారస్వామిని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. స్వతంత్ర్య అభ్యర్థిగా గెలిచి బిజెపి ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నప్పుడు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏమి చేశారని ప్రశ్నించారు. తాలూకాకు భద్రామేల్దండే యోజన ద్వారా నీటిని తెచ్చేందుకు అసెంబ్లీలో నేను పది సార్లు చర్చించానని వెంకటరమణప్ప ఒక్క రోజు కూడా మాట్లాడలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో సోలార్ సిఎస్ఆర్ నిధులను ఉపయోగించుకుని అభివృద్ధి పనులు చేపట్టడం సిగ్గు చేటన్నారు. నేను అధికారంలో ఉన్నప్పుడు ఎనిమిది మొరార్జీ పాఠశాలలు, మహిళా డిగ్రీ కాలేజ్, బస్సు డిపో, హాస్టల్స్, ఫైర్ స్టేషన్, జనరల్ ఆసుపత్రి అప్‌గ్రేడ్, రెండు జూనియర్ కాలేజీలు, సబ్‌స్టేషన్లు, రోడ్లు, సిసిరోడ్లు, ఇంకా అనేక అభివృద్ధి పనులు చేశానని ఇంకా అనేక పనులకు భూమిపూజ చేయాల్సి ఉండగా ఎన్నికల సమయం సమీపించడంతో నిలిచిపోయినట్లు తెలిపారు. జెడిఎస్ పార్టీ అధ్యక్షులు ఆర్‌సి అంజినప్ప మాట్లాడుతూ.. నియోజకవర్గం లో జెడిఎస్ పార్టీకి పెరుగుతున్న ప్రజాదరణను చూపి వచ్చే ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే వెంకటరమణప్ప ఏవేవ మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలు వాస్తవాలను గ్రహిస్తుంటారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లే ఎమ్మెల్యే వెంకటరమణప్ప హయాంలో అభివృద్ధి శూన్యమని విమర్శిస్తున్నారు. వారికి ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని సూచించారు. జెడిఎస్ పార్టీపై విమర్శలు మానుకోవాలన్నారు. ఈ సందర్భంగా జెడిఎస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తిమ్మారెడ్డి, తాలూకా అధ్యక్షులు బలరామిరెడ్డి, గౌరవాధ్యక్షులు రాజశేఖర్, తాలూకా వక్తార అక్కలప్పనాయుడు, కార్యదక్షుడు ఈరన్న, తాటి మేకల పల్లి అంజి, గంగాధర్‌నాయుడు, కావలగెరె రామాంజి తదితరులు పాల్గొన్నారు.

## రాకెట్ల గ్రామంలో విరబూసిన బ్రహ్మకమలాలు

### -పూజలు చేసిన ఇంటి యజమానులు


విరబూసిన బ్రహ్మకమలాలను మొక్కుతున్న బాలికలు

**ఉరవకొండ, జనవరి 9 ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాకెట్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ యం.అశోక్‌కు మార్ ఇంట్లో అరుదైన 3 బ్రహ్మ కమాలాలు విర బూసాయి. సోమవారం రాత్రి బ్రహ్మకమలాలు విరబూసిన వెంటనే కుటుంబ సభ్యులు కమలాలకు పూజలు నిర్వహించారు. హిందూ పురాణాల ప్రకారం బ్రహ్మకమలంపై బ్రహ్మదేవుడు కూర్చుని ఉంటాడని చెబుతారు. అరుదుగా ఏడాదికొకసారి విరబూసే బ్రహ్మకమలాలు ఇదివరకు హిమాలయా పర్వతాల్లో అరుదుగా లభించిన మొక్క కాగా అది కాలక్రమేనా ప్రతి ఇంటి ఆవరణంలోనూ పెంచడం జరుగుతూ వస్తోంది. ఈ యొక్కపై ఆకులే పువ్వుగా రూపాంతరం చెందుతాయని చెబుతారు.

## రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నీస్ పోటీలకు ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థి

### -జిల్లా పోటీల్లో విజేతగా నిలి-చిన కె.వెంకటప్రసాద్


విజేతగా నిలిచిన విద్యార్థి కె.వెంకటప్రసాద్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ కె.అశ్రాఫ్ అలీ ఇతర అధ్యాపకులు

**ఉరవకొండ, జనవరి 9 ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామం లోగల ప్రభుత్వ పాలిటె క్నిక్ కళాశాలలో మొద టి సంవత్సరం ట్రిపుల్ యియియి చదువుతు న్న కె.వెంకటప్రసాద్ అనే విద్యార్థి రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నీస్ పోటీలకు ఎంపికయ్యా డని కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రాఫ్ అలీ, ఫిజికల్ డైరెక్టర్ కె.వెంకటేష్‌నాయక్ సోమవారం తెలిపారు. ఈనెల 5వ తేదీ నుండి 7 వరకు జరిగిన అనంతపు రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో జరిగిన ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్‌లో (ఐపీఎస్‌జీఎం) పాల్గొన్న కె.వెంకటప్రసాద్ టేబుల్ టెన్నీస్‌లో అద్భుతమైన ప్రతిభ కనబర్చి రెండు పాయింట్ల తేడాతో గెలుపొంది కప్పును సొంతం చేసుకున్నాడన్నారు. విద్యార్థి ఫిబ్రవరిలో విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటాడని వివరించారు. ఈ విద్యార్థిను ప్రిన్సిపాల్, పీడీలతోపాటు ట్రిపుల్ యియియి శాఖాధిపతి వై.సురేష్‌బాబు, అధ్యాపకులు అభినందించారు.

## పశువుల అక్రమ రవాణాను అడ్డుకున్న పోలీసులు..!

### -రూ.6 లక్షలు విలువచేసే 28 పశువులు స్వాధీనం

### -ఐచర్ వాహనం సీజ్, ప్రైవేటు గోశాలకు పశువులు


పోలీసులకు పట్టుబడిన ఐచర్ వాహనం


పట్టణంలోని ఒక ప్రైవేటు గోశాలలోవున్న అందులోని పశువులు

**ఉరవకొండ, జనవరి 9 ప్రభాతవార్త :** కర్నాటక రాష్ట్రం హుబ్లీ నుండి తమిళనాడులోని చెన్నై కబేళాలకు జరుగుతున్న పశువుల అక్రమ రవాణాను ఉరవ కొండ పోలీసులు అడ్డుకున్నారు. సోమవారం తెల్లవారుజామున అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో పశువులను తరలిస్తున్న ఐచర్ (కేఏ 35బి 1731)ను పోలీసులు తనిఖీ చేయగా అందులో అక్రమంగా తరలిస్తున్న 28 మంది పశువులను గుర్తించా రు. వాటి విలువ బహిరంగ మార్కెట్‌లో 6 లక్షల రూపాయలకుపైగా ఉంటుందని తేలగా ఎలాంటి అనుమతులు లేకుండా వాటిని కబేళాలకు తరలిస్తున్నట్లు నిర్ధారైంది. దీంతో అక్రమ రవాణాదారులైన హుబ్లీకు చెందిన ముగ్గురు వ్యక్తులను అరెస్టుచేసి ఐచర్ వాహనాన్ని సీజ్ చేశారు. పట్టుకున్న పశువులను (6 కుర్రలు, 10 పాలిచ్చే ఎనుములు, 12 దున్నపోతులు) స్థానికంగావున్న ఒక ప్రైవేటు గోశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కరికెర పంచాయితీలో చెరువుల వేలం పాట


వేలం పాట నిర్వహిస్తున్న దృశ్యం

**గుడిబండ, జనవరి 9 ప్రభాతవార్త :** కరికెర పంచాయితీలో హిరేతు ర్పి, రాచబండ చెరువు లలో సర్పంచు గౌరమ్మ, ఈఓఆర్డి నాగరాజు నాయక్ ఆధ్వర్యంలో చేపల పెంపకానికి వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటల హిరేతుర్పి చెరువు 69వేలు, రాచబండ చెరువు 38వేలు రూపాయలకు అత్యధికంగా వేలం పాటను పాడి హేమంత్‌కుమార్ అనే వ్యక్తి దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి అమరేష్, శినవ్న, గోవందప్ప, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జీవో నెం: 1 రద్దు చేయకపోతే ఉద్యమాలు చేస్తాం

### -ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆర్.జయకుమార్


మాట్లాడుతున్న జయకుమార్

**అమరాపురం, జనవరి 9 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రతిపక్షాలను ర్యాలీలు సమావే శాలు నిర్వహించకుండా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చీకటి జీవో నెం:1 ను తీసుకోచ్చి ప్రతి పక్షాలను గొంతు నొక్కే కార్యక్రమాలు చేపడుతున్నారని దీన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని నియోక వర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆర్. జయకు మార్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సీని యర్ ముఖ్యమంత్రిగా ప్రతి పక్ష నేతగా కొనసాగి అనేక సంస్కరణలతో రాష్ట్ర అభివృద్ధే ధేయంగా పాటు పడుతున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వంత నియోకవర్గం కుప్పంలో సమావేశాలు నిర్వహించకుండా అడ్డుపడటం భావ్యం కాదని, ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా చంద్రబాబునాయుడు చేపట్టిన ఇదేమీ కర్మ మన రాష్టానిక అనే కార్యక్రమం ప్రతి నియోజకవర్గంలో కూడా విజయవంతం అవుతుండడం ద్వారా దీన్ని అధికార వైకాపాపార్టీ జీర్ణించుకోలేకపోతోందని ఆయన పేర్కొన్నారు. గతంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జగన్‌మోహన్‌రెడ్డి, షర్మీలాలు కూడా పాదయాత్ర చేపట్టారని.. ఆ సమయంలో చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఏమాత్రం ఇబ్బందులు కలుకుండా పాదయాత్రకు ఇబ్బందులు కలిగించలేదన్నారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం ఇలాగే కొనసాగితే ప్రతి పక్ష నాయకులతో కలిసి జీవో నెంబర్ -1 రద్దు చేసే వరకు ఉద్యమాలు చేస్తామని మడకశిర నియోజకవర్గంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిపే స్వామి ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వ్యతిరేఖంగా ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు ప్రభు, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు రవి, కృష్ణమూర్తి, గొల్లమారెన్నపల్లి రామచంద్ర, ఆలుదపల్లి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటప్ప కుటుంబానికి రూ. 5 వేలు ఆర్థియ సాయం


ఆర్థిక సాయం అందిస్తున్న ఈసి హరీష్

**రొద్దం, జనవరి 9 ప్రభాతవార్త :** రొద్దం మండలం పెద్ద గువ్వల పల్లి గ్రామానికి చెందిన వెంకటప్ప అనారోగ్యంతో మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న పార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షులు ఈసీ హరిష్ సోమవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ. 5వేలు ఆర్థియ సాయం అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైఎస్ జగన్ పాదయాత్ర సంబరాలు


కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుంటున్న వైసీపీ శ్రేణులు

**రొద్దం, జనవరి 9 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తలపెట్టిన ప్రజా సంకల్ప యాత్రకు మద్దతుగా అప్పటి ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్ నారాయణ పెనుకొండ నియోకవ ర్గంలో తలపెట్టిన పాదయాత్ర నేటికి నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వైసీపీ శ్రేణులు సోమవారం మండల కేంద్రంలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద రొద్దం సర్పంచ్ రూప, ఎంపిపి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బోయ తిమ్మయ్య, జెట్టి మారుతిరెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, వజీర్‌సాబ్ రవిశేఖర్‌రెడ్డి, సినిమా నారాయణ, అమీర్, పోలేపల్లి సంజీవ, సర్పంచ్‌లు ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 11న గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### మండల కన్వీనర్ బోయ తిమ్మయ్య


కన్వీనర్ బోయ తిమ్మయ్య

**రొద్దం, జనవరి 9 ప్రభాతవార్త :** మండల పరిధిలోని తురకలా పట్నం గ్రామంలో 11వ తేదీన నిర్వహించే గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి ఎమ్మెల్యే శంకర్‌నారాయణ హాజరువుతున్నారని మండలంలోని ప్రజాప్రతిని ధులు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు హాజరై విజయవంతం చేయాలని వైసీపీ మండల కన్వీనర్ బోమ తిమ్మయ్య కోరారు.

## ఇరిగేషన్ అధికారులు చెరువు పరిశీలన

వార్త ప్రభావం


చెరువు కట్టను పరిశీలిస్తున్న దృశ్యం

**అగళి, జనవరి 9 ప్రభాతవార్త :** ఇరిగేషన్ అధికారులు ఇటువైపు చూడరా అన్న శీర్షికన వార్తలో వెలువ డిన కథనానికి ఇరిగేషన్ ఏఇ స్పందించి బలహీన పడిన చెరువు కట్టను, వృధా అవుతున్న నీటిని పరిశీలించారు. మరువ దగ్గర, మట్టిని క్రమంగా తోలేవారు అక్కడమట్టిని తవ్వడం మూలంగా మరువ దగ్గర నీళ్ల వృథా అవుతున్నారని, అక్కడ గండి పడిందని, మరువ దగ్గర ఉన్న రాళ్ల సందుల ద్వారా నీళ్ల వృథా అవుతున్నాయని ఏఈ తెలిపారు. వీటిని అరికట్టడానికి మరువ చెరువు కట్టకు ప్రతిపాదనలను సిద్దం చేసి అధికారులకు పంపామని తెలిపారు. అక్రమంగా చెరువుమట్టిని తోలేవారిపై లక్ష రూపాయల జరిమానా, కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు. చెరువు నీరుప్రజల ఆస్తి అని దానిని రక్షించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

## పోషకపదార్థాలను సద్వినియోగం చేసుకోండి

### -జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్


టిబి వ్యాధి గ్రస్తులకు పోషకపదార్థాలు అందిస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

**పుట్టపర్తిరూరల్, జనవరి 09, ప్రభాతవార్త :** టిబి వ్యాధి గ్రస్తులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్‌అభి యాన్ నిక్షయమిత్ర పథకం ద్వారా అందించి పోషక పదార్థాలను సద్విని యోగం చేసుకోవా లని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, టిబి వ్యాధి గ్రస్తులకు వారి చికిత్స కాలం మొత్తం ఆరు నెలల పాటు విశ్వనాథ ఫౌండేషన్ సంస్థ ద్వాఆర రిటైర్డ్ ఐఎఎస్ పరమహంస వారు 50 మందిని దత్తత తీసుకొని వారికి పోషక పదార్థాలను అందించడం జరుగుతుందన్నారు. ఇదే విధంగా జిల్లా మొత్తం మరో 55 మంది టిబి వ్యాధి గ్రస్తులకు టి.బి.సిబ్బంది దత్తత తీసుకొని పోషక పదార్థాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా.ఎస్.వి.కృష్ణారెడ్డి, జిల్లా క్షయనివారణ అధికారి డా.తిప్పయ్య, టిబి సిబ్బంది ఆబిద్ బాషా, రవికుమార్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, దేవేంద్ర, నాగసురేష్, నాగమణి, రాజేశ్వరీ, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతులమీదుగా సహకార శాఖ డైరీ ఆవిష్కరణ


సహకార శాక డైరీని ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

**పుట్టపర్తిరూరల్, జనవరి 09, ప్రభాత వార్త :** శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని కలెక్టర్ కార్యాలయం నందు సహకార శాఖ డైరీ 2023ను జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ఆవిష్క రించారు. ది ఆంధ్రప్ర దేశ్ కో-ఆపరేటివ్ సర్వీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తయారు చేసిన ఈ డైరీలను సహకార శాఖకు సంబంధించి అన్ని రకాల వివరాలను పొందుపరచినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.ఎస్.చేతన్, డిఆర్ఓ కొండయ్య, ఆర్‌డిఓ భాగ్యరేఖ, డిసిఓ కృష్ణా నాయక్, ఆడిట్ ఆఫీసర్‌రాజేంద్రప్రసాద్, డిఎల్‌పిఓరామచంద్ర పాల్గొన్నారు.

## సివిల్ సప్లై హమాలీల సమస్యలు పరిష్కరించాలి


నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

**గోరంట్ల, జనవరి 9 ప్రభాతవార్త :** సివిల్ సప్లై హమా లీల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం పట్టణం లోని పౌరసరఫరాల గోదాము ఎదుట సివిల సప్లై హమాలీలు ధర్నా నిర్వహించారు. అలాగే పెరిగిన కూలిరేట్లు వెంటనే విడుదల చేయాలన్నారు. 2022 జనవరి 2 నుండి పెరిగిన కూలి రేట్లు అరియర్స్ చెల్లించాలన్నారు. పిఎఫ్ సంబంధించినటువంటి సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. కొత్త వారి పేర్లను పిఎఫ్‌లో వెంటనే నమోదు చేయాలని పిఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మన సమస్యలు పరిష్కరించాలన్నారు. పెంచిన కూలి రేట్లు జిఒ నెంటనే విడుదల చేసే వరకు పోరాటం కొనసాగాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీ జిల్లా యూనియన్ గోరంట్ల ఎంఎల్ఎస్ పాయింట్ మేస్త్రీ వైజి గంగాధర్, ఎస్.బాబావలి, కాపు అశోక్, పి.వాసు, వై.నాగేష్, నరసింహులు, కోగరా బాబు, టి.వి.ఎస్ ముస్తఫా, అనిల్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం ప్రజా సంకల్ప యాత్ర

### - మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయం- జడ్పిటిసి మహేష్

**గుమ్మఘట్ట, జనవరి 9 ప్రభాతవార్త :** .ప్రజా సంకల్ప పాదయాత్ర పేరుతో వైసిపి అధినేత జగన్ చేపట్టిన పాదయాత్ర పేదల కోసమే అని జడ్పిటిసి మహేష్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మహేష్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సుదీర్ఘ ప్రజా సంకల్ప యాత్ర ప్రతి గుండె చప్పుడు విని నేను విన్నాను.. నేను ఉన్నాను.. అంటూ ఏపిలోని 13 జిల్లాల్లో 341 రోజులపాటు 3,648 కిలోమీటర్లు నడిచిన జగన్, కడప జిల్లా ఇడుపుల పాయలో మొదలైన పాదయాత్ర శ్రీకాకుళం ఇచ్ఛాపురంలో అన్న వస్తున్నాడు.. మంచి రోజులు వస్తున్నాయి అనే నినాదంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప యాత్ర నవంబర్ 6, 2017 కడప జిల్లా ఇడుపుల పాయ నుంచి ప్రారంభమైన జగన్ పాదయాత్ర ఏపిలో 13 జిల్లాల మీదుగా శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురానికి చేరకుని మొత్తం 341 రోజులపాటు 3,648 కిలోమీటర్లు నడిచి, అన్ని ప్రాంతాల్లో ప్రజలను స్వయంగాకలుసుకున్నారు. వారి కష్టాలను, సమస్యలను తెలుసుకుంటూ రాబోయేది మన ప్రభుత ం, మీ సమస్యలన్ని పరిష్కరిస్తామని భరోసానిస్తూ ముందుకు సాగారు. ఫలితార్థంగా మూడు సంవత్సరాలు దేవుని దయ ప్రజల ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలోఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిటిపి గోవిందు, రైతు సంఘం అధ్యక్షులునాగిరెడ్డి, పూలకుంట సుధారెడ్డి, రామప్ప, ఉపాధ్యక్షులు రాజు, డీలర్ల సంఘం అధ్యక్షులు రామాంజినేయులు, బేలోడు రామాంజినే యులు, మాజీ సర్పంచు చిత్రశేఖరప్ప, బిటిపి వన్నూరుస్వామి, డాక్టర్ ఖాజా హుస్సేన్, సర్పంచులు ఎంపిటిసిలు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం..!

### -42వ నంబర్ జాతీయ రహదారిలో బొలేరో లగేజీ వాహనం-కారు ఢీ -నుజ్జునుజ్జు అయిన రెండు వాహనాలు, సురక్షితంగా బయటపడ్డ ఇరువురు


బోల్తాపడిన టమోటా లోడ్ బొలేరో

**ఉరవకొండ, జనవరి 9 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కోనాపురం గ్రామంవద్ద అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీ య రహదారిలో సోమవా రం మధ్యాన్నం బోలేరో లగేజీ వాహనం, కారు ఢీకొనగా రెండు వాహనా లు నుజ్జునుజ్జైనా వాహనా లు నడుపుతున్న ఇరువురు వ్యక్తులు సురక్షితంగా బయట పడ్డారు. ఎస్ఐ టి.పి.వెంకటస్వామి ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే..కోనాపురం గ్రామంలోని పొలంనుండి టమోటాలోడ్‌తో బొలేరోలగేజీవాహనం అనంతపు రం వెళ్లడానికి రోడ్డుపైకి వస్తుండగా అటుగా అనంతపురం నుండి మోపిడికి వెళుతున్న వారు వచ్చి బలంగా ఢీకొంది. దీంతో కారుతోపాటు బొలేరో లగేజీ వాహనం బాగాదెబ్బతినగా లగేజీ వాహనం రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో అందులోని టమోటాలన్నీ నేలపాలయ్యాయి. అయితే ప్రమాద తీవ్రత అధికంగా ఉండగా అటు బొలేరో లగేజీ వాహనం నడుపుతున్న రాకెట్లకు చెందిన ఓబయ్యతోపాటు కారును నడుపుతున్న మోపిడికి చెందిన కిషోర్‌లు ఎలాంటి గాయాలు లేకుండా సురక్షితంగా బయటపడటం విశేషంగా చెప్పాలి. ప్రమాదం కారణంగా జాతీయ రహదారిలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడి ట్రాఫిక్ స్తంభించగా పోలీసులు క్లియర్ చేశారు.

07ATP09_07ATP09.qxd 09-01-2023 PM 10:55 Page 1



## ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లకు రాత్రి 10.30 వరకు అనుమతి ఇవ్వండి - జె.సి



మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రి అర్బన్, జనవరి 9 ప్రభాతవార్త

పట్టణంలో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు నిర్వహిస్తున్న వారికి పోలీసులు రాత్రి 10.30 గంటల వరకు అనుమతి ఇవ్వాలని మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చాలా మంది ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారన్నారు. అయితే పోలీసులు వారిని రాత్రి 9 నుండి 9.30 గంటలలోపు ఖాళీ చేసి వెళ్లిపోవాలని చెబుతుండడంతో వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వారి ఇబ్బందులను దృష్టిలో వుంచుకుని పోలీసులు రాత్రి 10.30 గంటల వరకు అనుమతి ఇస్తే వారికి ఎంతో మేలు చేసిన వారవుతారన్నారు. బీదవారిపై ప్రతాపం చూపకుండా వారిని కనికరిస్తే ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు బాగుపడతాయని ఆయన పేర్కొంటున్నారు.

## అర్హులందరికి సంక్షేమ పథకాలు



వృద్ధురాలితో మాట్లాడుతున్న హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, జనవరి 9 ప్రభాతవార్త

అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని బుక్కపట్నం వీధిలో నిర్వహించిన జనచైతన్యయాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళుతూ ప్రజలకు ప్రభుత్వం నుండి అందుతున్న పథకాలను వివరించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన వారందరికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి పాటుపడుతున్నారని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎం జనరంజకపాలన అందిస్తున్నారు

-కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, జనవరి 9 ప్రభాతవార్త



వైఎస్ఆర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

నవరత్నాల పథకాలతో ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో జనరంజకపాలన అందిస్తున్నారని యువ నాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆనాడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప యాత్ర చేపట్టి నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్థానిక వైసిపి కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ దివంగత సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సంక్షేమ పాలన కన్నా మిన్నగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తూ జనరంజక పాలనకు బీజం వేశారన్నారు. ఈ కార్యక్రమంలో కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గర్భవతులకు వైద్యపరీక్షలు



హాజరైన గర్భవతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

యల్లనూరు, జనవరి 9 ప్రభాతవార్త

మండలంలోని తిమ్మంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కీర్తన, డాక్టర్ సాయినాగశ్రీల ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఇందులో భాగంగా హాజరైన 47 మంది గర్భవతులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం గర్భవతులు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, జాగ్రత్తలు, సూచనలు తదితర విషయాలను వివరించారు. వైద్యపరీక్షలకు హాజరైన గర్భవతులకు శ్రీలక్ష్మీవేంకటేశ్వర ఏజెన్సీస్ నిర్వాహకులు అంకాల్‌రెడ్డి భోజన సదుపాయాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ వీరనారాయణ, పిహెచ్ఎన్ జగదాంబిక, సూపర్‌వైజర్ విజయలక్ష్మి, రాము, ఎఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పి సుమంత్, దిలీప్, ఎల్‌టి హరి, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ

యల్లనూరు, జనవరి 9 ప్రభాతవార్త

మండలంలోని తిరుమలా పురం క్రాస్ వద్ద ఎస్ఐ రామకృష్ణ సిబ్బందితో కలిసి సోమవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఇందులో భాగంగా లైసెన్స్‌లు, ఆర్‌సి, హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపు తున్న వారికి అపరాధ రుసుము విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనం నడప రాదన్నారు. వాహనాలు నడిపే సమయంలో ఆర్‌సి, లైసెన్స్ తప్పకుండా వుండాలన్నారు, ఆటోల్లో కెపాసిటికి మించి ప్రయాణీకులను తరలించరాదని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## మాలదారులకు భిక్ష ఏర్పాటు



భిక్షలో పాల్గొన్న భక్తులు

యాడికి, జనవరి 9 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని భోగలింగేశ్వరస్వామిలో శివమాలదారులకు భక్తుడు, వైకాపా మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో ప్రతి రోజు మధ్యాహ్నం భిక్ష ఏర్పాటు చేశారు. సోమవారం నుండి ఏర్పాటు చేసినట్లు శివదీక్ష మండల సభ్యులు తెలిపారు. మహాశివరాత్రి పర్వదినం వరకు ప్రస్తుతం మాలదారులకు 150 మందితో పాటు శివదీక్ష చేపట్టిన భక్తులకు భిక్ష ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. యాడికిలోని శివదీక్షాపరులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని శివదీక్షామండలి సభ్యులు తెలిపారు.

## భోళాశంకరుని అలంకరణలో బుగ్గరామలింగేశ్వరుడు

తాడిపత్రిఅర్బన్, జనవరి 9 ప్రభాతవార్త



శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామిని, అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించిన దృశ్యం

పట్టణంలోని పురాతన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా స్వామివారు భోళాశంకరుని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ధనుర్మాసం పురస్కరించుకుని ఉదయం స్వామివారికి అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు అభిషేకాలు నిర్వహించి స్వామివారిని భోళాశంకరునిగా ప్రత్యేక ంగా అలంకరించారు. శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారికి అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

## మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి తీరు మారాలి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కందిగోపుల మురళీప్రసాద్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, జనవరి 9 ప్రభాతవార్త

మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి తీరు మారాలని వైసిపి నాయకులు కందిగోపుల మురళీప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీసులు అంటే జె.సికి అంత చులకనా అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో పోలీసులను ఎలా ఉపయోగించుకోవాలో నీకు బాగా తెలిసినోడివి అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఇదే డిఎస్‌పిని మీరు మున్సిపల్ ఎన్నికల్లో ఇదే పోలీసులు లేకపోతే నేను గెలిచేవాడిని కాదని చెప్పలేదా అని జె.సిని ఆయన ప్రశ్నించారు. డిఎస్‌పి బాగా పనిచేశారని మెమొంటో మీరు తీసుకెళితే ఆయన తిరస్కరించిన తరువాత గాంధీ మహాత్ముని విగ్రహం వద్ద మీరు పెట్టలేదా మీకు నచ్చినట్లు వుంటే పోలీసులు బాగా పనిచేస్తారంటారు, ఉన్నది వున్నట్లు వాళ్ల డ్యూటీ చేస్తే పోలీసువారినే నీ అంతు చూస్తానంటారు ఇది ఎక్కడి న్యాయమని ఆయన పేర్కొన్నారు.

## మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు



బోరు త్రవ్వకాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి జగన్‌మోహన్

గాండ్లపెంట, జనవరి 9, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని మలమీదపల్లి రోడ్డు సమీపంలో నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలో మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టినట్లు ఎంపిడిఒ అంజినప్ప పేర్కొన్నారు. ఈ మేరకు 15వ ఆర్థికసంఘం నిధులను వెచ్చించి బోరుబావి త్రవ్వించినట్లు తెలిపారు. ముందుగా ఇక్కడ బోరు బావి త్రవ్వకాన్ని ఎంపిపి జగన్‌మోహన్ ప్రారంభించారు. అనంతరం ఎంపిడిఒ బోరు త్రవ్వుతున్న కాలనీ వద్దకు వెళ్ళి పరిశీలించారు. బోరు బావిలో రెండు ఇంచులు పైగా నీరు లభ్యం కావడంతో ఎంపిడిఒ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి సునీత, మాజీ జెడ్పిటిసి భాస్కర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ రహంతుల్లా, ఎంపిటిసి కమర్జహన్, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఫయాజ్ ఆలీ, వైసిపి నాయకులు నరసింహ గౌడ్, గజ్జల రవీంద్రారెడ్డి, మహమ్మద్ ఇక్బాల్, సికిందర్, యునస్, జేఈ కిరణ్‌కుమార్‌రెడ్డి, గ్రామకార్యదర్శులు రవి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు అన్నదానం



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

నల్లచెరువు, జనవరి 9, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి నెల నిర్వహించే గర్భిణీ స్త్రీల ఆరోగ్య శిబిరంలో మానవతా దృక్పథంతో ఎంపిహెచ్ఏ, గొందిపల్లి నారాయణ, తన సొంత నిధులతో గర్భిణీ స్త్రీలకు భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. వైద్య పరీక్షలు నిమిత్తం వచ్చిన గర్భిణీలకు మంచి పౌష్టిక ఆహారం వడ్డించి తల్లి బిడ్డ క్షేమం కోసం మా వంతు పౌష్టికాహారాన్ని అందించామన్నారు. వారి సహాయకులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. వారి సహాయకులు దాతలకు కృతజ్ఞలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి గణేనాయక్, సిహెచ్ఓ రామచంద్రారెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందేలు నిర్వహిస్తే చర్యలు - ఎస్ఐ



ఎస్ఐ రామకృష్ణ

యల్లనూరు, జనవరి 9 ప్రభాతవార్త

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలో ఎక్కడైనా కోడిపందేలు నిర్వహిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ రామకృష్ణ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. జూదాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## 12న 2 కె రన్ విజయవంతం చేయండి

- బిజెవైఎం జిల్లా అధ్యక్షులు అశోక్‌రెడ్డి

అనంతపురం సిటీ, జనవరి 9 ప్రభాతవార్త

స్వామి వివేకానంద 160వ జయంతిని పురస్కరించుకుని 12న టూకెరన్ నిర్వహిస్తున్నట్లు బిజెపి యువ మోర్చ జిల్లా అధ్యక్షులు అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. యువత ఐకాన్‌గా స్వామి వివేకానంద గుర్తింపు పొందారని, వివేకానంద జయంతిని పురస్కరించుకుని నగరంలోని టవర్‌క్లాక్ వద్ద నుంచి అశోక్ నగర్‌లోని వివేకానంద పార్కు వరకు 2కె రన్ నిర్వహించడం జరుగుతోందన్నారు. పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందించనున్నట్లు వారు పేర్కొన్నారు. యువత పెద్దఎత్తున కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

యాడికి, జనవరి 9 ప్రభాతవార్త



నూతన సేవా కేంద్రాలను ప్రారంభిస్తున్న దృశ్యం

మండలంలోని వేముల పాడు గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వేములపాడు గ్రామంలో నగరూరు రోడ్డు సమీపంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, గ్రామ ఆరోగ్య కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. సచివాలయానికి 35 లక్షలు, ఆరోగ్య కేంద్రానికి 17.50 లక్షలు, రైతు భరోసా కేంద్రానికి 21.80 లక్షలు వెచ్చించి నిర్మించిన వాటిని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, బాలరమేష్‌బాబు, బ్రహ్మానందరెడ్డి, సాంబశివుడు, ప్రసాద్‌రెడ్డి, తలారి నాగేష్, ఎంపిడిఒ వెంకటేష్, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంకల్ప యాత్ర సంబరాలు

కదిరి, జనవరి 9 ప్రభాతవార్త



వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

కదిరి మున్సిపల్ ఆవరణం లోని దివంగత నేత వైఎస్ఆర్ విగ్రహం వద్ద సోమవారం కదిరి మున్సిపల్ చైర్మన్ పరికి నజుమున్నీసా సాధిక్ ఆధ్వర్యంలో ప్రజా సంకల్ప యాత్ర సంబరాలను నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన ప్రజా సంకల్ప యాత్రను పూర్తి చేసి నేటికీ నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఈ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్ తన ప్రజా సంకల్పయాత్రను 341 రోజులపాటు 3548 కిలోమీటర్లు, 134 నియోజకవర్గాలతోపాటు 231 మండలాలు, 2515 గ్రామాల్లో తన సుదీర్ఘ పాదయాత్రను చేపట్టి రాష్ట్ర నలుమూలల గల ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారన్నారు. అనంతరం అధికారంలోకి వచ్చిన అనంతరం నియోజకవర్గంలోని తనదైన సంక్షేమాన్ని ఎంతో చాకచక్యంగాను, విశిష్టంగా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు ఇస్మాయిల్, షబ్బీర్, ఖాసీం వలి, బండారు మురళీ, కన్వీనర్ ఓంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి శక్తి కేంద్రాలను పూర్తి చేయండి : వజ్ర



బిజెపి కండువా వేసి ఆహ్వానిస్తున్న వజ్ర

కదిరి టౌన్, జనవరి 9 ప్రభాతవార్త

బిజెపి శక్తి కేంద్రాలను పూర్తి చేయాలని సత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షులు వజ్రభాస్కర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా సోమవారం నంబుల పూలకుంటమండలంలో బిజెపి మండల అధ్యక్షులు రామ్మోహన్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వజ్రభాస్కర్‌రెడ్డి సమక్షంలో దిగువతూపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు పాలగిరి సురేంద్ర బిజెపిలోకి చేరారు. ఇతనికి కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అశోక్‌కుమార్, శ్రీనివాసులు, గురు రెడ్డి, మోహన్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, నరసింహారెడ్డి, చలపతి, బాబ్‌జాన్, రసూల్‌తోపాటు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి నాయకుల సంబరాలు



వైఎస్ఆర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న దృశ్యం

అమడగూరు, జనవరి 9 ప్రభాతవార్త

ప్రజాసంకల్ప యాత్ర చేపట్టి నాలు గు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వైసిపి నాయ కులు సోమవారం సంబరాలు జరుపు కున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద వున్న వైఎస్ఆర్ విగ్రహం వద్ద వైసిపి నాయకులు, కార్యకర్తలు కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సహకారబ్యాంకు అధ్యక్షులు బొమ్మిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, సర్పంచులు షబ్బీర్, శ్రీధర్‌రెడ్డి, సచివాలయం కన్వీనర్ దొడ్డప్ప, లోకేష్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ సుధాకర్‌రాజు, డీలర్ల సంఘం అధ్యక్షులు కొండారెడ్డి, డీలర్లు ఆదినారాయణ, అమర్‌నాథ్‌రెడ్డి, ఉపసర్పంచు నవీన్, పక్కీర్‌రెడ్డి, శివరాం, రోశయ్య, వాలంటీర్లు పాల్గొన్నారు.

**మాజీ కన్వీనర్ శేషురెడ్డి ఆధ్వర్యంలో :** వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్ర చేపట్టి నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మండలంలోని చిన్నగానిపల్లి సచివాలయం వద్ద మాజీ కన్వీనర్ శేషురెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కేక్ కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బట్రాజుల సంఘం అధ్యక్షులు మధుసూదన్‌రాజు, గ్రామ కన్వీనర్లు విష్ణువర్ధన్‌రెడ్డి, అక్కులప్ప, ఎంపిటిసి నారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షులు తిప్పిరెడ్డి, గ్రామ సర్పంచు శంకర్, యూత్ అధ్యక్షులు బాలురెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## వడ్డె ఓబన్న జయంతిని విజయవంతం చేయండి

అమడగూరు, జనవరి 9 ప్రభాతవార్త



మాట్లాడుతున్న వడ్డెర సంఘం నాయకులు

స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న జయంతిని విజయవంతం చేయాలని వడ్డెర్ల సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని శ్రీచౌడేశ్వరిదేవి కళ్యాణమండపంలో ఈ నెల 11వతేదీన వడ్డె ఓబన్న జయంతి వేడుకలను నిర్వహించడం జరుగుతుందన్నారు. వడ్డె ఓబన్న స్వాతంత్ర్య ఉద్యమంలో వీరోచితంగా బ్రిటీష్‌వారితో పోరాడి తరిమికొట్టారని గుర్తు చేశారు. ఓబన్న చేసిన పోరాటాల గురించి తెలియచేశారు. వడ్డె ఓబన్న జయంతి వేడుకలకు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు.

## జలజీవన్ మిషన్ పనుల్లో నాణ్యతా లోపం

- సర్వసభ్య సమావేశంలో సర్పంచులు



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ప్రవీణ్

ఓబుళదేవరచెరువు, జనవరి 9, ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జలజీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి ఇంటికి సురక్షిత మంచి నీరు అందివాలన్న లక్ష్యంతో చేపట్టిన పనుల్లో కాంట్రాక్టర్లు నాసికరంగా పనులు చేస్తున్నారని సర్పంచులు ధ్వజమెత్తారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపిపి తుమ్మల పర్వీన్‌భాను అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జడ్పిటిసి దామోదర్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి ఎం వెంకటరమణ, ఎంపిడిఓ పోలప్ప, తహశీల్దార్ శ్రీధర్‌తో పాటు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అజెండాలోని అంశాలను చర్చించారు. ప్రధానంగా తరచూ బోర్లు మరమ్మత్తుకు గురువుతున్నాయని, కొత్త మోటార్లు వేసినా పాడువుతున్నాయని వెంకటాపురం సర్పంచ్ శంకర్‌రెడ్డి ఆర్‌డబ్లుఎస్ జేఈ దీపిక దృష్టికి తీసుకువెళ్లారు. అల్లాపల్లి పంచాయితీలో జలజీవన్ మిషన్ పనులు నాసిరకంగా పనులు చేస్తున్నాడని పైప్‌లైన్‌కు జాయింట్‌లు వేసిన చోట ఊడిపోతున్నాయన్నాయని ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోందని కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు స్పందించిన ఆర్‌డబ్లుఎస్ జేఈ వెంకటాపురం పంచాయితీ వంకల్లో ఇటీవల కురిసిన వర్షాలకు ఇసుక ఎక్కువగా ఉండడంతో బోర్లలోకి ఇసుక చేరడంతో మోటార్లు పాడవుతున్నాయన్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాటుపై దృష్టి సారించి సమస్య పరిష్కరిస్తామన్నారు. జేజేఎం పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటామన్నారు. చేసిన పనులను రికార్డు చేయకుండా బిల్లులు ఆపేస్తామన్నారు. హౌసింగ్ ఏఈ మాట్లాడుతూ నవరత్నాలు అందరికి ఇళ్ల పథకంలో బాగంగా మండలానికి 3250 ఇళ్ల మంజూరయ్యాయన్నారు. అయితే కేవలం 800 ఇళ్లకు మాత్రమే జియోట్యాగింగ్ చేయడం జరిగిందన్నారు. ఇంటి నిర్మాణాలు చేపట్టేందుకు లబ్ధిదారులు సుముఖత చూపడం లేదని ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రత్యేక చొరవతీసుకుని ఇంటి నిర్మాణాలు చేపట్టేందుకు వారికి అవగాహన కలిగించాలని ఏఈ కోరారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జయమ్మ అంగన్‌వాడీ కేంద్రాలలో లబ్ధిదారులకు అందుతున్న సేవలను వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాలలో మౌళిక వసతులు కల్పించాలిని ఇటీవల ప్రభుత ం అంగన్‌వాడీ రెంట్‌లు పెంచడం జరిగిందని అన్ని వసతులతో కూడిన భవనాలను అద్దెకు తీసుకొనేలా చర్యలు తీసుకోవాలని జడ్పిటిసి దామోదర్‌రెడ్డి ఆదేశించారు. అచ్చామియాపల్లి వద్ద చేతికి అందే ఎత్తు విద్యుత్ తీగలు వేలాడుతున్నాయని ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ జగన్‌మోహన్‌చౌదరి ఏఈ దృష్టికి తీసువచ్చారు. ఎత్తు పెంచే ఏర్పాట్లు చేస్తామని ఏఈ రామసురారెడ్డి తెలిపారు. ఇదే సందర్భంలో అధికారులు తమ శాఖలలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధిని సభలో వివరించారు. ఈ సమావేశంలో ఈఓఆర్‌డీ రాజశేఖర్, వెటర్నరీ డాక్టర్ ప్రవీణ్, ఇరిగేషన్ ఏఈ మహేష్, వ్యవసాయ అధికారి ఇలియాజ్, పంచాయితీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### వెంటాపురం ఎంపిటిసి, సర్పంచ్ నిరసన

సర్వసభ్య సమావేశాలకు తనకు సమాచారం ఇవ్వడం లేదని వెంకటాపురం ఎంపిటిసి శ్రీనివాసులు నిరసన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేశాడు. తనను సమావేశాలకు పిలువకుండా అవమానం పరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. వెంకటాపురం పంచాయితీలో హౌసింగ్ లబ్ధిదారుల ఎంపిక విషయాల్లో తనకు సమాచారం ఇవ్వకుండా హౌసింగ్ ఏఈ ఏకపక్షంగా వ్యవహరించి తనను అవమానపరుస్తున్నాడని సర్పంచ్ శంకర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశాడు.

## గంగమ్మ ఆలయంలో చోరీ

తనకల్లు, జనవరి 9, ప్రభాతవార్త



బీరువాను పగలగొట్టి నగలు తీసుకెళ్ళిన దుండగులు

మండల పరిధిలోని పరాకు వాండ్లపల్లి సమీపాన ఉన్న గంగమ్మ ఆలయంలో రాత్రి సమయంలో గుర్తు తెలియని దండగులు గుడి తాళాలు పగలగొట్టి గుడిలోకి ప్రవేశించి అమ్మవారికి సంబంధించిన బీరువాలోని నగలు, చీరలు, హుండీ తాళాలు పగలగొట్టి కానుకలు, నగదును ఛోరీ చేసినట్లు ఆలయ పూజారి తెలిపారు. తెల్లవారు జామున 5 గంటల సమయంలో అమ్మవారికి పూజ నిర్వహించడానికి ఆలయ పూజారి గుడి దగ్గరకు వెళ్ళగా విషయం వెలుగులోకి వచ్చిందని పూజారి గ్రామస్తులకు తెలియజేశారు. అనంతరం గ్రామ ప్రజలు పోలీసులకు పిర్యాదు చేయడంతో ఎస్సై రాంభూపాల్ యాదవ్ తమ సిబ్బందిఓ కలిసి గాలింపు చేసి వీలైనంత త్వరగా దుండగులను పట్టుకోవడానికి ప్రయత్నిస్తామని ఎస్సై తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

అమడగూరు, జనవరి 9 ప్రభాతవార్త



ఆర్థిక సాయం అందచేస్తున్న దృశ్యం

మండలంలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన వల్లిపి వెంకటప్ప (72) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతూ సోమవారం మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. విషయ ం తెలుసుకున్న మండల వడ్డెర సంఘం నాయ కులు వెంకటప్ప మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుటుంబసభ్యులకు ఆర్థిక సాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల వడ్డెర సంఘం నాయకులు కిష్టప్ప, అంగడి అమర, మాజీ ఎంపిపి రామచంద్ర, తిరుపాల్, సోము, తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ పాఠశాల విద్యార్తిని గీతికకు నాట్య మయూరి అవార్డు

కదిరి టౌన్, జనవరి 9 ప్రభాతవార్త

కదిరి మండల పరిధిలోని ఎరుకుల వాండ్లపల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న గీతిక నాగసాయికి నాట్యమయూరి అవార్డు దక్కినట్లు ప్రిన్సిపాల్ ఎంఎస్ కిరణ్ తెలిపారు. కుటాగుళ్లకు చెందిన ఈ విద్యార్థిని గుంటూరు జిల్లాచిలకలూరి పేటలో కళానిలయంలో ఈ నెల 6, 7, 8 తేదీలలో జరిగిన 38వ జాతీయ స్థాయి నవరస శాస్త్రీయ జానపద సంగీత నాట్య కళాపోటీల్లో పాల్గొని భరత నాట్యంలో తన విశేష ప్రతిభను కనబరిచి, రెండవ స్థానంలో నిలిచింది. విద్యార్థిని గీతికకు కళానిలయం వ్యయ స్థాపకులు రాజమోహన్ చేతులు మీదుగా నాట్యమయూరి అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా సన్మానం ఏర్పాటు చేశారు.



హరీష్ పాఠశాల విద్యార్థిని గీతిక

